ఒకే రూంలో 30 విద్యుత్ మీటర్లు..

ప్రభుత్వ భూముల ఆక్రమణకు ప్లాన్ : నిందితుడు అరెస్ట్

దుండిగల్, ఏప్రిల్ 20: విద్యుత్ మీటర్లను చోరీచేసి ఒకే గదిలో డంపింగ్ చేసిన వ్యక్తిని దుండిగల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. గండి మైసమ్మ దుండిగల్ మండలం, దుండిగల్ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 454 ప్రభుత్వ భూమి, పల్లవి ఆశ్రమం దగ్గరలో గల ప్రభుత్వ భూమిలో ఉన్న ఓ గదిలో పెద్ద మొత్తంలో గృహవినియోగానికి వినియోగించే కరెంటు మీటర్లు డంపింగ్ చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఏఈ సాయి, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసిన పోలీసులు ఉమ్మడిగా దాడులు నిర్వహించగా మొత్తం ఒకే గదిలో 30 ఎలక్ట్రిక్ మీటర్లు లభించాయి. వేణుగోపాల్ అనే వ్యక్తి గత రెండేళ్ల నుంచి బిల్లులు చెల్లిస్తూ ఒకే గదిలో ఈ మీటర్లు డంపింగ్ చేసినట్లు తేలింది. ఆ ఎలక్ట్రిక్ మీటర్లకు ఎటువంటి ఇంటి నంబర్లు గానీ, సరైన పత్రాలు గానీ లేకపోవడంతో పాటు ఎటువంటి అనుమతులు పొందుపరచకుండానే నెలనెలా బిల్లులు చెల్లిస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. ఆ ఎలక్ట్రిక్ మీటర్లను ప్రభుత్వ స్థలాలను అక్రమంగా వినియోగించడంతో పాటు వాటిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు కుట్రపూరితంగా దాచిపెట్టినట్లు తేలిందని సీఐ సతీశ్ స్పష్టం చేశారు. ఒకే గదిలో డంపు చేసిన మీటర్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం నిందితుడు వేణుగోపాల్ ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో విద్యుత్ శాఖ సిబ్బంది సైతం ఇందులో పాలుపంచుకున్నట్టు తెలిసిందని, దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

పెట్టుబడి పేరుతో మోసం : నిందితుడు అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 20(నమస్తే తెలంగాణ): పెట్టుబడి పెడితే రెట్టింపు డబ్బులు వస్తాయంటూ మోసం చేసి ఖాతాలు సప్లై చేసిన ముంబైకి చెందిన రశ్మిత్ రాజేంద్రపాటిల్ అనే వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన (56) వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు దర్యాప్తు చేశారు. శామ్‌కో సెక్యూరిటీస్ అప్లికేషన్, ఐఐఎఫ్ఎల్ అప్లికేషన్లను సోషల్‌మీడియాలో సైబర్ మోసగాళ్లు రిఫర్ చేయడంతో ఆ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకున్న బాధితుడు తనకు మోసగాళ్లు చెప్పిన బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బును పెట్టుబడిగా పెట్టారు. దానికి వారు ప్రతిరోజూ కొంత లాభాన్ని చూపించారు. బాధితుడికి లాభాల మొత్తాన్ని అతని దరఖాస్తు వాలెట్‌లోకి స్వీకరిస్తారని, ఆ డబ్బును అతని వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోకి విత్‌డ్రా చేసుకోవచ్చని చెప్పారు. ప్రతి విత్‌డ్రాకు 6శాతం పన్ను మినహాయించిన తర్వాత దానిని అతని ఖాతాలో జమచేయడానికి 1 నుంచి 3రోజుల సమయం పడుతుందని నమ్మించారు. దీంతో బాధితుడు అనేకసార్లు రూ.2,43,95,000 లను వారు చెప్పిన ఖాతాల్లో జమచేశాడు. తర్వాత వారు విత్ డ్రా ప్రక్రియను నిలిపివేయడంతో వారిని సంప్రదించే ప్రయత్నం చేయగా బ్లాక్ చేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తాను మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించి నిందితుడు రశ్మిత్ రాజేంద్రపాటిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

బెడ్‌రూంలో కిందపడి వ్యక్తి మృతి

మనోజ్(ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 20: కాలుజారి కిందపడడంతో తలకు తీవ్ర గాయమై ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్సై సత్యకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మనోజ్(47) భార్యాపిల్లలతో కలిసి నగరానికి వచ్చి మైలార్‌దేవ్‌పల్లి వినాయక్‌నగర్‌లో ఉంటున్నాడు. వేసవి సెలవులు రావడంతో భార్యాపిల్లలు రాజస్థాన్‌కు వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉంటూ పనులు చూసుకుంటున్నాడు. ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో యజమాని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు క్లూస్ టీమ్ సహకారంతో డోర్‌ను పగులగొట్టి చూడగా మనోజ్ మాస్టర్ బెడ్ రూమ్‌లో కాలుజారి పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు. బంధువులు, భార్యాపిల్లలకు సమాచారం అందించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టాస్ పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ ఆంక్షలు అమలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): ఎస్ఎస్సీ, ఇంటర్‌మీడియెట్(టాస్) పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163(144 సీఆర్‌పీసీ) ఆంక్షలు అమలులో ఉంటాయని రాచకొండ పోలీస్ కమి షనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 26 వరకు కొనసాగుతాయని వెల్లడించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, హోమ్‌గార్డ్స్, విద్యా శాఖ ఫ్లైయింగ్ స్క్వాడ్ అంతిమ యాత్రలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-336465

LOANS

★Mortgage, Housing & Business Loans from 10L Banks & Also Pvt. Finance, Cibil Problem files also. No Advances. Ph: 9848547871.
NT-336474

PLOT FOR SALE

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151.
NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-330671

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319.
NT-336413

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే "Fourth City Future City"కి దగ్గర కడ్తాల్ టౌన్‌లో DTCP అప్రూవ్డ్‌తో 167 & 183 గ॥ ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం, స్పాట్ రిజి॥, సైట్ విజిట్ కోసం సంప్ర: 8179721155.
NT-330878

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899.
NT-336402

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు కావలెను. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600.
NT-325301

LOST

★I, SMT G.RAMULAMMA W/o G.Mallesh, R/o. H.No: 1-55, Nagireddyguda (V), Moinabad (M), RR Dist, TG. That I Lost original Regd. Sale Deed, Doct No: 8951/2016, Lost on: 25/02/2025, Regd at SRO Shamshabad at While taking Xerox at Shamshabad Bus Stop Area. If any found please Call: 6301447530
NT-431811

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన పక్షాన... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వగలం.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్ కార్యాలయం, 6-3-863, 1ST, B & C, Krishnaiyanam, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

రంగారెడ్డి జిల్లా : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126
B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఖాతాలిచ్చి.. కేసుల్లో ఇరికి..!

- కమీషన్ కోసం అద్దెకు బ్యాంక్ అకౌంట్లు
- సైబర్‌నేరాల్లో చిక్కుతున్న అమాయకులు
- మోసపోతున్నవారిలో మహిళలు, విద్యార్థులు
- సోషల్ మీడియావేదికగా సైబర్‌నేరగాళ్ల వల

సిటీబ్యూరో, ఏప్రిల్ 20(నమస్తే తెలంగాణ): *పాతబస్తీకి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి.. అదనంగా ఆదాయం వస్తుందని ఓ మిత్రుడి మాటలు నమ్మి బ్యాంక్ ఖాతా అద్దెకు ఇచ్చాడు. ప్రతీనెలా పదివేల వరకు ఆదాయం వస్తుంటే సంబరపడ్డాడు. కొద్దిరోజుల క్రితం సైబర్‌క్రైమ్ పోలీసులు ఖాతాను ఫ్రీజ్ చేసి కేసు నమోదు చేయడంతో జైలుకెళ్లక తప్పలేదు.*

నగరానికి చెందిన ఒక గృహిణి ఇంట్లో ఉంటూనే నెలకు రూ.12నుంచి రూ.15వేలు సంపాదించవచ్చని సామాజిక మాధ్యమాల్లో చూసి ప్రభావితమైంది. బ్యాంక్ ఖాతా అద్దెకిచ్చింది. అందులో లక్షన్నర జమకాగానే సైబర్ క్రైమ్ బాధితులు ఫిర్యాదుతో ఖాతాను సీజ్ చేశారు. పోలీసుల నుంచి నోటీసు అందగానే ఆందోళనకు గురైంది.

రామంతాపూర్‌కు చెందిన ఒక ఆటోడ్రైవర్ నెలకు కొంత డబ్బు అదనంగా వస్తుందని ఆశపడి తన బంధువు చెప్పిన వారికి తన బ్యాంక్ ఖాతా, సిమ్‌కార్డు వివరాలు ఇచ్చాడు. రెండునెలల తర్వాత అతనికి పోలీసుల నుంచి పిలుపు వచ్చింది. పోలీసుల విచారణలో తన వ్యక్తిగత వివరాలు ఇచ్చిన విషయం చెప్పాడు. నేరంలో భాగస్వామ్యం అయ్యారంటూ ఆటోడ్రైవర్‌ను జైలుకు పంపారు.

ఇలాంటి సంఘటనలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగంలో ఈ మూడునెలల్లో సుమారు 160 వరకు జరిగాయి. ఇటీవల సైబర్ పోలీసులు రికవరీ చేయడం, నిందితులను అరెస్ట్ చేసిన వారిలో కొందరు తమకు తెలియకుండానే ఖాతాలు అప్పగించడం, అదనపు ఆదాయానికి ఆకర్షితులై తమ వివరాలు సైబర్ నేరగాళ్లకు అందించడం ద్వారా జైలు ఊచలు లెక్కబెడుతున్నారు. నగరంలో ఎంతోమంది సైబర్ మోసగాళ్ల వలకు చిక్కి కేసుల్లో ఇరుక్కుంటున్నారు.

10 శాతం కమీషన్ ..!

ఇంట్లో ఉంటూనే సంపాదించాలనుకుంటే.. జీతం చాలక అదనపు ఆదాయం కావాలంటే సోషల్‌మీడియాలో వస్తున్న ప్రకటనలపై నిజానిజాలు తెలుసుకోకుండా ఇతరులపై ఆధారపడవద్దని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. పార్ట్‌టైమ్‌జాబ్‌పేరుతో మోసగాళ్లు సోషల్‌మీడియాలో ప్రకటనలిచ్చి ఆకట్టుకుంటారు. చిరుద్యోగులు, ఆటోడ్రైవర్లు, నిరుద్యోగులు, గృహిణులు, విద్యార్థులే టార్గెట్‌గా వారిని ఆకట్టుకుని ముగ్గులోకి దింపుతున్నారు. విద్యార్థులు, గృహిణులైతే తేలికగా మోసం చేయవచ్చని వలపన్నుతున్నారు. యూపీ, రాజస్థాన్, బీహార్, కర్ణాటకతో పాటు ఈశాన్యరాష్ట్రాలకు చెందిన కొందరు సైబర్‌నేరగాళ్ల ఏజెంట్లు సోషల్‌మీడియా వేదికగా ఈ దందా కొనసాగిస్తున్నారు. అయితే ఖాతాతెరిచి ఇస్తే అందులో డబ్బులు పడగానే అందులో పదిశాతం కమిషన్ ఇస్తామంటూ ఆశపెడుతున్నారు. దీంతో తమ ఖాతాలను అద్దెకివ్వడం కానీ, లేక కొత్త ఖాతాలు తెరవడం కానీ చేసి వాటిని సైబర్ ఏజెంట్లకు ఇస్తున్నారు. అందులో డబ్బులు పడగానే కమిషన్ రూపంలో తీసుకుంటున్నారు. చాలామందికి ఇది సైబర్ నేరాలకు సంబంధించిన మోసమని తెలియకపోయినా డబ్బులు వస్తున్నాయన్న ఆశతో ఈ నేరాల్లో భాగస్వాములవుతున్నారు. పోలీసుల విచారణలో అసలు సూత్రధారులు దొరకకపోవడంతో ఈ ఖాతాలిచ్చినవారిని అరెస్ట్ చేస్తున్నారు.

విద్యార్థులు, గృహిణులే టార్గెట్..

ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులను వారి మిత్రులు, బంధువుల ద్వారా సంప్రదించి డబ్బులు వస్తాయని ఆశపెట్టి వారి ఖాతాలు తీసుకుని నెలకు ఆరువేల నుంచి ఎనిమిదివేల రూపాయలు మొదట్లో వేసి తర్వాత ఆ ఖాతాలను తమ లావాదేవీలకు వాడుకుంటున్నట్లు సైబర్ పోలీసుల విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో విద్యార్థులు అమాయకంగా చిక్కుకుని కేసుల్లో ఇరుకుతున్నారు. మరోవైపు గృహిణులు సైతం తమ దగ్గరున్న ఖాతాల్లో ఏదో ఒకటి పెద్దగా వాడని అకౌంట్ ఇస్తే తమకు కమీషన్ డబ్బులు వస్తాయి కదా అన్న ఆశతో ఇచ్చి చిక్కుకుంటున్నారు. ఈ ఖాతాల్లో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ , స్టాక్ మార్కెట్, క్రిప్టో, బిట్‌కాయిన్ పెట్టుబడులు, బ్యాంకు ఓటీపీ వంటి మోసాలతో కొట్టేసిన సొమ్మును జమచేయిస్తున్నారు. గంట వ్యవధిలో 10 నుంచి 12 ఖాతాల్లోకి బదిలీ చేస్తున్నారు. క్రిప్టో ఖాతా ఉన్న ఏజెంట్ ద్వారా నగదును క్రిప్టోగా మార్చి హవాలా మార్గంలో విదేశాలకు తరలిస్తున్నారు. కమీషన్ కోసం ఆశపడి బ్యాంక్ ఖాతాలు సమర్పించినవారు కేసుల్లో చిక్కాక నానా తంటాలు పడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో అయాచితంగా వచ్చే సొమ్ము కోసం ఆశపడవద్దని, కమీషన్ల పేరుతో సైబర్ మోసగాళ్లు వేసే పన్నాగంలో చిక్కుకోవద్దని సైబర్ పోలీసులు సూచించారు.

పాత కక్షలతో యువకుడి హత్య

నాగోల్ చౌరస్తాలో కత్తితో పొడిచి చంపిన స్నేహితుడు

మనోజ్ (ఫైల్)

ఎల్బీనగర్, ఏప్రిల్ 20: పాత కక్షలతో ఓ యువకుడు హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. నాగోల్‌కు చెందిన పంగా మనోజ్(24), తన స్నేహితుడు బందెల వంశీ(21) తో కలిసి శనివారం అర్ధ రాత్రి 1:50 గంటల సమయంలో నాగోల్ ఫ్లైఓవర్ యూటర్న్ వద్ద రోడ్డు పక్కన ఉన్న ఓ టిఫిన్ బండి వద్ద యాక్టివాపైన కూర్చొని టిఫిన్ చేస్తున్నారు. అదే సమయంలో మనోజ్ స్నేహితుడు జయపురి కాలనీకి చెందిన సంజయ్ , మహేశ్ , మరో స్నేహితుడు ముగ్గురు కలిసి బైక్‌పై వచ్చి సంజీవ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో మనోజ్‌ను కడుపులో కత్తితో పొడవగా అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డుకోబోయిన స్నేహితుడు వంశీపై సంజయ్ కత్తితో దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లును అద్దెకు తీసుకుంటామని డబ్బులు స్వాహా

బంజారాహిల్స్, ఏప్రిల్ 20 : ఇంటిని అద్దెకు తీసుకుంటామంటూ కాల్‌చేసి అకౌంట్‌నుంచి డబ్బులు కాజేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 14లోని నవోదయ కాలనీలోని ప్రైవేటు సంస్థ కార్యాలయంలో హెచ్ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఎన్.వెంకటేషన్ అనే వ్యక్తికి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ఉంది. దాన్ని అద్దెకు ఇచ్చేందుకు మాజిక్ బ్రిక్స్ డాట్ కామ్ అనే వెబ్‌సైట్‌లో ప్రకటన ఇచ్చాడు. నాలుగు రోజుల క్రితం అశిష్‌కుమార్ అనే వ్యక్తి వెంకటేషన్‌కు ఫోన్ చేసి తాను ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నానని, మీ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్న అకౌంట్స్ మేనేజర్ రాజేందర్ సింగ్ షెకావత్ అనే వ్యక్తి ఇంటి అడ్వాన్స్ చెల్లిస్తాడని, రూ.5 కన్సర్మేషన్ కోసం పంపించడంతో పాటు బ్యాంకు వివరాలు పంపించాలని కోరాడు. అతడు చెప్పిన విధంగా రాజేంద్రసింగ్ ఫోన్ చేసి వివరాలు తీసుకోవడంతో పాటు రూ.51 వేలు అడ్వాన్స్ పంపిస్తున్నామంటూ నమ్మబలికాడు. అతడు పంపిన లింక్‌ను ఒకే చేయగా రూ.51వేలు వెంకటేషన్ అకౌంట్‌లో నుంచి జమ అయ్యాయి. పొరపాటున తమ అకౌంట్‌లోకి డబ్బులు వచ్చాయని, వెనక్కి పంపిస్తానంటూ చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. అయితే డబ్బులు వెనక్కి రాకపోవడంతో సైబర్ మోసానికి గురయినట్లు గుర్తించిన బాధితుడు ఆదివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 20 : రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌సీపురంకు చెందిన ఆశాల బేతయ్య(44) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. లారీలో ఇసుకలోడ్ తీసుకుని కాలేశ్వరం నుంచి హైదరాబాద్ వైపు వస్తున్నాడు. మార్గమధ్యలో శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సమీపంలోని రాజీవ్ రహదారిపై వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న చెట్లను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,

చెరువులో శవమై తేలిన వృద్ధురాలు

దుండిగల్, ఏప్రిల్ 20: మతిస్థిమితం లేని ఓ వృద్ధురాలు చెరువులో శవమై తేలింది. ఈ సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్, బతుకమ్మ బండకు చెందిన మునిపల్లి సునీత తల్లి సత్తెమ్మ (81) గత కొంతకాలంగా మతిస్థిమితంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన సత్తెమ్మ రాత్రి పొద్దు పోతున్నా తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఈ నేపథ్యంలో ఆదివారం స్థానికంగా ఉన్న చింతలకుంట చెరువులో వృద్ధురాలి శవం తేలియాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. కుటుంబ సభ్యులకు విషయం తెలియగా అక్కడికి వెళ్లి పరిశీలించి మృతదేహం సత్తెమ్మగా గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అరెస్ట్ చేయాల్సి ఉంటుందని బెదిరింపులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 20: ఆర్థిక పరమైన వ్యవహారాల్లో తప్పు చేశావని.. నిన్ను కేసులో అరెస్ట్ చేయాల్సి వస్తుందంటూ ఫోన్ చేసి బెదిరించడంతో పాటు అకౌంట్ నుంచి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లపై బంజారాహిల్స్ పోలీస్టేషన్‌లో కేసు నమోదైయింది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం. 14లో నివా సం ఉంటున్న రమేశ్‌రెడ్డి అనే వ్యాపారికి ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. మీ బ్యాంకు ఖాతాలో జరిగిన లావాదేవీలో తప్పులు జరిగాయని, దీనిపై ముంబై సైబర్ క్రైం స్టేషన్‌లో కేసు నమోదైయిందని చెప్పాడు. దీంతో తాను ఎలాంటి తప్పు చేయలేదని రమేష్‌రెడ్డి చెప్పగా.. నీ అకౌంట్‌లోనుంచి రూ.70వేలు ఎక్కడకు వెళ్లాయో చూసుకోవాలన్నారు. అప్పుడు తన అకౌంట్ చేసుకోగా రూ.70వేలు సైబర్ నేరగాళ్లు కాజేసినట్లు తేలింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

షేర్‌ఖాన్ పేరు చూసి నమ్మాడు..

- రుణం ఇచ్చినట్టు చూపించి డబ్బులు వసూలు చేశారు.
- రూ. 1.85 కోట్లు మోసం చేసిన సైబర్ చీటర్

సిటీబ్యూరో, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): షేర్‌మార్కెట్‌లో పేరున్న షేర్‌ఖాన్ పేరు వాడేస్తున్నారు.. రుణం ఇస్తామంటూ రుణం ఇచ్చినట్లు నటిస్తున్నారు.. తీరా ఆ రుణం తిరిగి చెల్లించిన తరువాతే నీ లాభాలు నీవు తీసుకోవాలంటూ షరతు విధిస్తూ సైబర్‌నేరగాళ్లు సరికొత్త రీతిలో సైబర్ దోపిడీకి పాల్పడుతున్నారు. షేర్‌ఖాన్ కంపెనీ మరో కంపెనీలో కలిసిపోయిందనే విషయం బాధితుడు తెలుసుకోలేకపోయాడు.

– కొత్తపేట్‌కు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగి షేర్ ఖాన్ కంపెనీ అనే భావనతో సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కి రూ. 1.85 కోట్లు పోగొట్టుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ బ్రౌజ్ చేస్తుండగా ప్రైవేట్ ఉద్యోగికి షేర్‌ఖాన్ ఎడ్జ్ యాప్(ఎస్‌కేహెచ్ పీఆర్ఓ) పేరుతో ఉంది. దీంతో ఆ లింక్‌ను క్లిక్ చేయడంతోనే వాట్సాప్ నంబర్‌కు లింక్ అయ్యింది. ఆ వాట్సాప్ గ్రూప్‌లో ఎస్‌కేహెచ్ పీఆర్ఓ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఐపీఓ అండ్ స్టాక్స్ క్లెయిమ్ చేసుకోవాలని, స్టాక్స్ విశ్లేషణ తదితర అంశాలు ఫ్రీగా అందిస్తామంటూ సూచనలు చేశారు.

ఇంతలో చీఫ్ ట్రేడింగ్ అనాలసిస్ట్ మనోజ్ జోషిని మాట్లాడుతున్నానను .. నేను షేర్‌ఖాన్ ఎడ్జి(ఎస్‌కేహెచ్ పీఆర్ఓ) యజమానిని అంటూ ఫోన్‌లో మాట్లాడాడు. స్టాక్ బ్రోకింగ్ కంపెనీ యజమానే తనతో మాట్లాడుతున్నాడనే భ్రమలో బాధితుడున్నాడు. ఆ తరువాత ఆ సంస్థ ఫైనాన్సియల్ అడ్వైజర్ ముక్త బల్వంత్ కాంబ్లి పేరుతో వాట్సాప్‌లో చాట్ చేస్తూ మీరు కొంత డబ్బు ఇన్వెస్ట్ చేయండి ఆ తర్వాత లాభాలు రాకపోతే మీ డబ్బు మీరు వాపస్ తీసుకోండి అంటూ సూచనలు చేయడంతో ఈ ఏడాది జనవరిలో రూ. 50 వేలు బాధితుడు పెట్టుబడి పెట్టాడు. సెంట్రల్ డిపాజిటరీ టీమ్ పేరుతో బాధితుడికి ఫోన్ వచ్చింది. మీరు ఇన్వెస్ట్ చేసిన డబ్బులు తమ వద్దకు వచ్చాయని మీరు , మీ ఖాతా ప్రారంభమయ్యింది, కేవైసీ అప్‌డేట్ అయ్యిందంటూ సూచించారు.

ఆ తర్వాత మీరు ఐపీఓల మీద పెట్టుబడులు పెట్టండి.. మీకిచ్చిన యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఉంటాయంటూ సూచనలు చేశారు. ఇలా ఐపీఓలపై మీరు పెట్టుబడి పెడితే భారీ లాభాలొస్తాయని, మీరు పెట్టుబడి పెట్టే దానిపై మీ లాభాలలో పెరుగుదల ఉంటుందంటూ సైబర్‌నేరగాళ్లు మాట్లాడారు. ఇలా దఫ దఫాలుగా రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టాడు. ఆ తరువాత కోటి రూపాయల వరకు పెట్టుబడి పెడితే హెచ్ఎన్1 అకౌంట్ ఓపెన్ అవుతుందని, దాంతో మీరు మరిన్ని లాభాలు పొందేందుకు వీలుంటుందంటూ సూచనలు చేశారు. దీంతో తన వద్ద ఒకేసారి కోటి రూపాయలు లేవని, రూ. 30 లక్షలు పెట్టుబడి పెట్టాడు. అయితే మీ స్లాట్ వర్త్ మొత్తం రూ. 1.85 కోట్లు అవుతుందని, ఇంకా మీరు రూ. 1.05 కోట్లు పెట్టుబడి పెడితే ఒకేసారి భారీగా మీరు సంపాదించవచ్చంటూ నమ్మించారు. తన వద్ద అంత డబ్బు లేదని బాధితుడు చెప్పినా, మీకు ఆ మొత్తం లోన్ వస్తుందని నెమ్మదిగా ఆ రుణం తీర్చవచ్చంటూ సైబర్‌నేరగాళ్లు సూచించారు. షేర్‌ఖాన్ కంపెనీ లోన్ ఇస్తామంటే వద్దంటనా అనే ఉద్దేశ్యంతో బాధితుడు రుణం తీసుకునేందుకు సై అన్నాడు. మరుసటి రోజు మీ పేరుపై రుణం మంజూరయ్యిందని రూ.